ChimataMusic.com

# తొలిసారి ముద్దివ్వమందీ.. చెలిబుగ్గ చేమంతిమొగ్గ..

**చిత్రం: ఎదురీత (1977)**

**పాడినవారు: S P బాలు, P సుశీల**

**గీతరచయిత: వేటూరి**

**సంగీతం: సత్యం**

---

**పల్లవి:**

తొలిసారి ముద్దివ్వమందీ.. చెలి బుగ్గ చేమంతి మొగ్గ..

హో..తొలిసారి ముద్దివ్వమందీ.. చెలి బుగ్గ చేమంతి మొగ్గ..

పెదవులలో మధువులనె కోరి కోరి చేరి॥

ఒకసారి రుచిచూడమందీ.. చిరుకాటు ఈ తేనెటీగ..

ఆ ఆ.. mm mm..

**చరణం 1:**

నీ పైట తీసి కప్పుకుంది ఆకాశం..

తెర చాటు సొగసులారబోసి నాకోసం..

నీ పైట తీసి కప్పుకుంది ఆకాశం..

తెర చాటు సొగసులారబోసి నాకోసం॥

నీ చూపులు సోకి, సొగసు వెల్లువలాయే..
నీ చూపులు సోకి, సొగసు వెల్లువలాయే..
నీ ఊపిరి తాకి, మనసు వేణువులూదే!!

తొలిసారి ముద్దివ్వమందీ.. చెలిబుగ్గ చేమంతి మొగ్గ!!

## చరణం 2:

నీ మనసు విప్పి చెప్పమంది మధుమాసం..
సిరిమల్లెపూలు గుప్పుమంది నీకోసం..
నీ మనసు విప్పి చెప్పమంది మధుమాసం..
సిరిమల్లెపూలు గుప్పుమంది నీకోసం!!

నీ నవ్వులలోనే వలపు గువ్వలు సాగే..
నీ నవ్వులలోనే వలపు గువ్వలు సాగే..
నీ నడకలలోనే వయసు మువ్వలు మోగే!!

ఒకసారి రుచిచూడమందీ.. చిరుకాటు ఈ తేనెటీగ!!

## చరణం 3:

ఈ రేయి హాయి మోయలేను ఒంటరిగా..
ఇక రేపు మాపు తీపివలపు పంటలుగా..
ఈ రేయి హాయి మోయలేను ఒంటరిగా..
ఇక రేపు మాపు తీపివలపు పంటలుగా!!

నులివెచ్చన కాదా మనసిచ్చిన రేయి??
నులివెచ్చన కాదా మనసిచ్చిన రేయి??
తొలిమచ్చికలోనే సగమిచ్చిన హాయి!!

తొలిసారి ముద్దివ్వమందీ.. చెలిబుగ్గ చేమంతి మొగ్గ..
పెదవులలో మధువులనె కోరి కోరి చేరి..

ఒకసారి రుచిచూడమందీ.. చిరుకాటు ఈ తేనెటీగ!!